# అసిధారా వ్రతం

మొన్న అదేదో పత్రికలో చదువుతుంటే అసిధారా వ్రతం అని ఒక వాక్యం కనపడింది. అసలు అది ఏమిటి అని ఆరా తీస్తే ఈ క్రింది విషయాలు తెలిసినాయి.

అసిధార అంటే కత్తి అంచు అని అర్థం. అసిధారా వ్రతం అంటే కత్తి అంచు మీద నిలపడం ఎంత కష్టమైనదో, ఈ వ్రతం కూడా అంత కష్టమైనది అని అర్థం.

పడుకునే శయ్య మధ్యలో ఒక ఖడ్గాన్ని ఉంచి, స్త్రీ పురుషులు ఇద్దరూ అదే శయ్య మీద పడుకుని బ్రహ్మచర్య నియమంతో నిద్రించే వ్రతం - అసిధారా వ్రతం అని పిలవబడుతుంది. అత్యంత ఏకాగ్రతతో, నియమబద్ధులై, ఏ మాత్రం ధర్మం తప్పకుండా తన పని తాను చేసుకుని పోవటం అసిధార వ్రత లక్షణం.

ఈ వ్రతాన్ని అరణ్యవాస కాలంలో శ్రీరాములవారు, సీతమ్మవారు ఆచరించారు అట. అంటే పధ్నాలుగు సంవత్సరాలు నియమ నిష్ఠలతో ఏకశయ్యలో ఉండి కూడా బ్రహ్మచర్యాన్ని పాటించారు.అలాగే వనవాస కాలంలో పాండవులు కూడా ఈ వ్రతాన్ని పాటించారు అని చెపుతారు.

అదండీ అసిధార వ్రతం కథ.

Keywords: asidhArA vratam, asidhAra, katti anchu, khaDgam, araNyavAsam, vanavAsam, pAnDavulu, rAmula vAru, sItamma vAru, niyama nishTa



PDF created with pdfFactory trial version www.pdffactory.com